
# ఎందాక?

తల్లావజ్ఝల పతంజలిశాస్త్రి



**ఒళ్లో** నల్ల సంచీ పెట్టుకుని కిటికీ పక్క సీట్లో కూచున్నాడు వరం. గుంటూరు - మాచెర్ల 'వానపాము' బయలుదేరుతోందని మైకులో చెప్పి పది నిముషాలైంది. బాగా మబ్బుపట్టి తడి చలిగాలి కూడా వీస్తోంది. రాత్రి తొమ్మి దవుతోంది. కిటికీ మీద మోచెయ్యి ఆనించి ప్లాట్‌ఫాం మీద నుం చున్నాడు ప్రకాశరావు. ఆకాశం వే పోసారి చూసి అన్నాడు.

"దిగేతలికి వర్షం పడుతుం దేమో. తడిసి పోతా రు."

"పరవాలేదు. ను వ్వేం బాధపడకు. నీ కొరకే వెళ్లడం లేదు. నాకూ పని బడింది. ఎల్లుండి మధ్యాన్నం బండికి వచ్చేస్తాను."

రెండో నెంబరు ప్లాట్‌ఫాం మీద ఇంచుమించుగా చీకట్లో ఉంది రైలు. ప్రకాశరావు వెనక బెంచీ మీద ఎవరో ముసుగు తన్ని పడుకున్నాడు.

"అవి డీసారి రాకపోతే ఇంక నేను వేచి ఉండేది లేదు" అన్నాడు ప్రకాశరావు.

"బిడ్డలకి పాఠాలు చెప్పే వాడివి. నీకేం వరవాలేదు. ప్రార్థన చేసి బయల్దేరాను. మళ్లీ నీ భార్యతో నంతోషంతో జీవిస్తావు."

"ఒస్తుం దంటారా?"

"దేముని ఆజ్ఞ అయితే వస్తుంది. వివాహము మూడు పేట్ల కలయిక. నీ మనను పరిశుద్ధముగా ఉంచుకో. ఆయన ఆజ్ఞలను వింటా ఉండు. యవ్వనస్తుడివి. ఒంటిగా ఉండగూడదు. వర స్త్రీల మీద బుద్ధి మళ్లుతుంది. క్రైస్తవునకు వ్యభిచారం మహాపాపం నీ మనసులోకి దెయ్యాన్ని రానివ్వకు. ఏం భయం లేదు. నంతోషంగా ప్రార్థన చేసి ఆయన మీద విశ్వాస ముంచి నడుచుకో."

ప్రకాశరావు సమాధానం ఆలోచించే లోపల రైలు కూత వేసింది. భయంకరంగా నిట్టూరుస్తూ కదిలింది. కిటికీ మీద చెయ్యివేసి రైలుతో పాటు కొంత దూరం నడిచి "ఉంటాను, మాస్టారుగారూ" అని ఆగిపోయా డతను.

ప్రకాశరావు ఓ చిన్న స్కూల్లో టీచరు. అతనికి పెళ్లయి రెం డేళ్లయింది. ఏడాది తిరగ్గానే అత్తగారికీ, కోడలికీ మొదలైంది. చివరికి ఒక రోజు పెట్టె సర్దుకుని పిడుగురాళ్ల వెళ్లిపోయింది. ఆమె తిరిగొస్తుందనే నమ్మకం లేకపోయినా ఆఖరి మాటగా వరాన్ని బతిమాలి భార్య దగ్గరికి రాయబారం పంపిస్తున్నాడు ప్రకాశరావు. వరం దైవకార్యంగా భావించి బయలుదేరేడు.

కేబిన్ దాటుతూండగా ఇస్సు రంటూ ఆగిపోయింది రైలు. అప్పటి వరకూ బయటకు చూస్తున్న వరం కంపార్టుమెంటుని పరీక్షగా చూశాడు. ఇంచుమించు ఖాళీగా ఉంది. తనతో నహా ఆరుగురు. అవతల కిటికీ వక్క కూచున్న యువకుడు తప్ప అందరూ రైతుల్లాగే ఉన్నారు.

బండి మళ్లీ బయలుదేరింది. క్రమంగా వేగం హెచ్చి లయ బద్ధంగా పరిగెడుతోంది. ఓపిక లేకపోయినా రాత్రి ఆహారం కోసం బయల్దేరిన పాములా ఉంది పాసింజరు. వెనక నుంచి మూడో పెట్టెలో ఉన్నాడు వరం. కిటికీ లోంచి చల్లటి గాలి మొహానికి బలంగా తగుల్తోంది. క్షణం అస్తిత్వంతో మెరిసి చీకట్లో నుసి అయిపోతున్నాయి రవ్వలు. రైలు పొగ చీకటి ఖాళీలను నింపుతోంది. పెట్టె అంతా చల్లటి గాలి కూడా శుభ్రం చేయ్యలేని రైలు వానన దట్టంగా ఉంది. దీనికితోడు తెరిచి ఉంచిన పాయఖానా తలుపు లోంచి అప్పుడప్పుడు దుర్గంధ తరంగాలు వెలువడుతున్నాయి. చీకాకు పడ్డాడు వరం.

వరానికి నలభై అయిదు దాటేయి. చామనచాయ. నొక్కుల జుట్టు వెనక్కి దువ్వుకుంటాడు. చెంపల దగ్గిర బాగా నెరవడం ప్రారంభం అయింది. కాలు మీద కాలు వేసుకుని మరోసారి పరీక్షగా చూశాడు వరం. మబ్బు పట్టడం వల్ల అర్థరాత్రిలా ఉంది. యువకుడు సిగరెట్టు వెలిగించాడు. దీక్షగా చీకట్లోకి చూస్తున్నాడు. అతని పక్కన ముసలాయన తల వెనక్కి వాల్చి నిద్రపోతున్నాడు. ఆయన ఎదురుగా ఉన్న మధ్య వయస్కుడు చుట్ట కాలుస్తున్నాడు. ఇనవ చట్రంలో లైటు తెల్లగా లేదు. నలుసు వడ్డ కన్నులా అప్పుడప్పుడు ఎర్రగా కొట్టుకుంటోంది. కాంతి తగ్గీ హెచ్చీ దాని చుట్టూ ఆడుకునే రెండు రెక్కల పురుగుల్ని ఆశ్చర్య పరుస్తోంది. ఏదో జ్ఞాపకం వచ్చి 'కంయ్యి' మంది రైలు. కా సేపట్లో మందగించి స్టేషన్లో ఆగింది. చుట్ట కాలుస్తున్న వ్యక్తి నంచీ తీనుకుని తల వంచుకుని పెట్టె దిగేడు. స్టేషను చివర ఆగింది పెట్టె. గానుగ చెట్టు కింద దీపం ఎర్రకన్నులా ఉంది.

ఎవరూ మాట్లాడ్డం లేదు. చీకటీ, చలిగాలీ, రైలు చప్పుడూ అందర్నీ స్థలకాలాలకు నంబంధం లేని నిశ్శబ్దం లోకి జోకొట్టినట్టుగా ఉంది. వరాన్ని ఎవరూ పలకరించలేదు. అంగారక గ్రహంలో మృత్యువాహనంలా ఉంది రైలు. వరానికి చిరాకు ఎక్కువైంది. నాలుగు మంచి వాక్యాలు చెప్పడానికి ఎవరూ లేరు. సిగరెట్టు కాల్చే యువకుణ్ణి మరోసారి చూశాడు వరం. నల్ల పేంటూ, గళ్ల చొక్కా, కంటికి అలంకారానికో, కనబడకో పెట్టుకున్న అద్దాలు. అలా అతన్ని చూస్తున్న కొద్దీ వరంలో విచిత్రమైన అసహనం రాజుకుంది. విసుగ్గా బయటికి చూశాడు. రైలు ఏదో వంపు తిరుగుతోంది. బయట అంతా నల్లటి శూన్యం. పెద్ద నల్ల సొరంగంలో వెడుతున్నట్టుంది రైలు. రైలు శబ్దం స్తబ్ధతనీ, నిశ్శబ్దాన్నీ ఇంకా ఎక్కువ చేస్తోంది.

భరించలేక వరం పొడుగు బెంచీ వేపు ఒంగి అప్పుడే కళ్లు తెరుస్తూన్న రైతు వేపు చూసి నవ్వడానికి ప్రయత్నించాడు. వరాన్ని చూస్తూ ఆవులించాడు రైతు.

"ఏ ఊరు బోవాల !"

అమ్మయ్య !

"పిడుగురాళ్ల."

రైతు వరాన్ని మరోసారి చూసి జేబులో అగ్గి పెట్టె కోసం తడువుకున్నాడు. చుట్ట నోట్లో పెట్టుకుని పుల్ల వెలిగించే లోగా అన్నాడు వరం. చుట్ట వెలిగించి కళ్లు మూసుకుంటాడని భయం వేసింది.

"వర్షం పడుతుం దం టావా?"

చుట్ట నోట్లోంచి తీశా డతను.

"వ ద్దుద్ధి."

"అకాల వర్షాలు మేలు చెయ్యవు."

"అంతే గద."

ఈసారి చుట్ట వెలిగించగలిగే డతను. కంగారుగా మొదలు పెట్టేడు వరం.

"జబ్బులు వ్యాపిస్తాయి. వంటలు ఇంటికి చేరవు. దేవుని దయ ఉంటే, ఆయన ప్రేమతో అంతా నక్రమంగా జరుగుతుంది."


చుట్ట దమ్ము లాగి నప్పుడల్లా వెలుగుతోంది. ఒకసారి నోట్లోంచి తీసి పరిశీలనగా చూసి మళ్లీ పళ్ల కింద బిగించా డతను.

"దేని కయినా దేవుడి దయుండాలి గ దండీ."

"అవును. దేవుని దయ ఊరికే రాదు. మన హృదయం పరిశుద్ధంగా ఉండాలి. లోకంలో పాపం ఎక్కువైపోతోంది. దైవ భీతి లేని చోట పాపం చోటు చేసుకుంటుంది."


"అదీ" అని కళ్ళు మూసుకున్నాడు రైతు. అప్రయత్నంగా యువకుడి వేపు చూశాడు వరం. ఎదుటి బెంచీ మీద కాలు పెట్టి, కాలు మీద కాలు వేసుకుని సిగరెట్టు పీలుస్తున్నా డతను. ఇంతవరకూ అతను ఒక్కసారి కూడా ఎవరి వేపూ చూడలేదు! వరానికి కోపం వచ్చింది. ఎంత నిర్లక్ష్యంగా కూచున్నాడు! బహుశా చదువూ సంధ్యా ఉండదు. రికామీగా రోడ్ల మీద తిరగడవే. రైలు ఆగింది. దమ్ములాగి సిగరెట్టు అవతల పారేశా డతను. కొంచెం ముందుకు సాగి, వెనక్కి వాలి కళ్లు మూసుకున్నాడు.

ముగ్గురు రైతులూ చీకటి ప్లాట్‌ఫాం మీదికి దిగేరు. స్టేషను ముం దెక్కడో గంట కొట్టేరు. రైలు స్టేషను దాటుతుండగా చటుక్కున జల్లు కొట్టింది. నన్నటి జల్లు గాలి తూర్పారబెట్టి వరం మీద పడింది. లేచి పొడుగు బెంచీ మీదికి చేరా డతను. మళ్ళీ తల పక్కకి తిప్పి యువకుణ్ణి చూశాడు వరం. ఆ చీకట్లో ఏం కనబడుతుంది? తదేకంగా బయటికే చూస్తున్నా డతను. అకారణంగా వరానికి ఆ యువకుడి మీద ద్వేషం కలిగింది. లేచి దవడ పగల గొట్టాలనిపించింది. రైలు లయ అందుకుంది. లైటు మీదికి నాలుగైదు రెక్కల పురుగులు వచ్చి పడ్డాయి. ఇనవ చట్రం మీద



కూచుని వెచ్చగా చలి కాగుతున్నాయి.

వక్క భాగంలో ఎవరో దగ్గేరు. ఉలిక్కిపడ్డాడు వరం. తమ ముగ్గురూ తప్ప పెట్టెలో ఎవరూ లేరనుకున్నాడు. అయితే దగ్గు వక్క భాగం లోంచి వచ్చింది. మరో క్షణంలో వక్క నుంచి ఎవరో వచ్చి వరం ఖాళీ చేసిన కిటికీ వక్క సీట్లో కూచుంది. జల్లు తగ్గింది. ఆమె కూచుని ఓ సారి కిటికీలోంచి బయటికి చూసి వరం వేపు తిరిగింది. కళ్ల కింద కాటుక పరుచుకుని ఉంది. ముక్కు మీద బంగారపు సీల చిన్నది. ఆమె మళ్ళీ తల తిప్పుకుని వెనక్కి వాలి, ఓ కాలు ఎదుటి సీటు మీద మోపింది. అనుకోకుండా వరం యువకుడి వేపు చూశాడు. యువకుడు ఆమె వేపే చూస్తున్నాడు. అతని చూపులు వరాన్ని తప్పుకుని వంగి మళ్ళీ సూటిగా ఆమె మీదే పడుతున్నాయి. మీద పడ్డ చూపులు కదిలించాయేమో, అతనివే పొకసారి చూసి మళ్ళీ వెనక్కి వాలి పడుకుం దామె. వరం యువకుడి వేపు చూశాడు. సరిగ్గా అప్పుడే తల తిప్పుకుంటున్న యువకుడు నవ్వుకుంటున్నట్లు తోచింది. వరానికి అతని మీద కోపం వచ్చింది. [''గాడిద కొడుకులు''] యువకుడు నిర్లక్ష్యంగా బయటికి చూస్తున్నాడు. ఉన్నట్లుండి వరానికి తన ద్వేషాన్ని అతనికి తెలియ జెయ్యాలనిపించింది. ఎలా? కాలు మీద కాలు వేసుకుని పొగరుగా కూచున్నాడు




యువకుడు. వాడు తప్పకుండా 'తాగుబోతు వెధవ' అనుకున్నాడు వరం. ఏపీ అనుమానం లేదు. చెడు తిరుగుళ్లు తిరిగి ఒళ్లు కుళ్లబెట్టుకుని ఉంటాడు. దెయ్యం నడిపిస్తోంది. [పాపపు బ్రతుకు] తాగుడు కోసం తల్లి గాజుల్ని యువకుడు బలవంతంగా లాగుతున్నట్లు వరానికి స్పష్టంగా కనిపించింది. కొత్త ద్వేషంతో మరోసారి చూసి తల వక్కకి తిప్పి ఆమె వేపు పరీక్షగా చూశాడు. దీపం మీద పురుగులు కదలడం వల్ల ఉన్న కాస్త ఎర్రవెలుగు మీదా నల్ల చుక్కలు పడుతున్నాడు. చామనచాయ. ఎండ దోరగా వేయించిం దామెని. కొంచెం ముక్కుపుటాలు లావు. జడ వేసుకుంది. జుట్టు వదులుగా ఉందేమో గాలికి వెంట్రుకలు ఆమె నుదుటి మీద పడుతున్నాయి. బొట్టు ఎర్రగా లేదు. పచ్చటి చీర, కొద్దిగా మాసిన తెల్ల రవిక. తెల్లటి గొలుసేదో మెడలో సన్నగా మెరుస్తోంది. పాదాల వేపు చూశాడు వరం. మెట్టెలు లేవు. పెళ్లి కాలేదేమో, మెడలో తాడు ఉన్నట్టు కనిపించలేదు. చెయ్యెత్తి వెంట్రుకల్ని వెనక్కి తోసుకుం దామె. కంఠం కింద ఎత్తు బలంగా ఆరోగ్యంగా ఉంది. నడుం పై భాగంలో మెత్తటి రెండు ముడతలు. పాతికేళ్ళయినా ఉంటాయి. బయటకు చూస్తున్న దల్లా తల తిప్పి వరాన్ని చూసిం దామె. కంగారుపడి వరం వెనక్కి ఇంకొంచెం జరిగి కూచుంటూ యువకుడి వేపు చూశాడు. వరం ఎదురుగా కూచున్న రైతులో చలనం కనిపించింది. ఆవలించి ముసుగు తొలిగించుకుని కిటికీ లోంచి ఓసారి చూసి చలిగాల్నీ అకాల వర్షాన్నీ రెండు బూతులు తిట్టి చుట్ట వెలిగించాడు. కూత కూసి రైలాగింది. చుట్ట మనిషి లేచి వక్క భాగంలోకి వెళ్ళిపోయాడు.

యువకుడు లేచాడు. దారి తప్పిన లోహ పక్షిలా కూసింది రైలు. ఈసారి యువకుడు ఆమె కూచున్న కిటికీ దగ్గిరికి వెళ్లి తల బయటికి పెట్టి చూశాడు. అతని మోకాలు ఆమె కాలికి తగులుతోంది. కాలు మెల్లిగా దించుకుం దామె. ఎందుకో ఆగింది రైలు. తల లోపలికి తీసుకుంటూ నిలబడ్డాడు యువకుడు. అతని చెయ్యి ఆమె మోకాలికి తగులుతోంది. కళ్లు తిప్పకుండా వరం అతని చేతివేపే చూస్తున్నాడు. చటుక్కున కదిలింది రైలు. కొంచెం తూలి, యువకుడు ఆమె మోకాలి పై భాగం మీద చెయ్యి వేశాడు. వరం వేపు చూసిం దామె.

యువకుడు వెళ్లి యధాస్థానంలో కూచున్నాడు. వాచీ చూసుకున్నాడు వరం. ఎందుకో అతనికి విచిత్రమైన అలజడి కలిగింది. రైలు స్టేషన్లో ఆగి బయలుదేరడం అతను గమనించలేదు. చలిగాలి కిటికీకి తగిలి పదునెక్కి లోపలికి వస్తోంది. ఆమె మళ్లీ కాళ్లు రెండూ ఎదుటి సీటు మీద పెట్టింది. గాలికి పైట సగం తొలిగింది. నడుం మీద ముడతల్ని లోతుగా కోస్తోంది గాలి. ఈసారి ఆమె పొట్ట, దానిమీద జాకెట్టు తెల్లముడీ కనిపిస్తోంది. వరం నిస్సహాయంగా బయటికి చూశాడు. లేచి అవతలి భాగంలోకి వెళ్లడానికి అతని శరీరం ఒప్పుకోడం లేదు. సంచీలోంచి చిన్న బైబిలు తీశాడు వరం. కళ్లజోడు సవరించుకుని చదవడం ప్రారంభించాడు. చిన్నపుస్తకం అతని దృష్టిని అడ్డుకోలేక పోతోంది. బైబిలు చివర ఆమె పొట్ట కనిపిస్తోంది. ఈసారి కాళ్లు రెండూ పైనబెట్టి మఠం వేసుక్కూచుం దామె. గాలికీ, ఆమె పైటకీ పడ్డం లేదు. అక్షరాలు కనిపించడంలేదు. రైలు అతన్ని ఎక్కడికో తీసికెళ్లిపోతోంది. ఆ పెట్టెలో, రైల్లో ఎవరికీ తనెవరో తెలీదు. తను ఎవరయితేనేం?

'ఛిటుక్.'

చటుక్కున తలెత్తి చూశాడు వరం. ఆమె ఒడి గుంట చేసుకుని వేరుశనగకాయలు చిదపడం మొదలుపెట్టింది. ఒక్కో కాయ ఛిటుక్కుమని చిదిపి తింటోం దామె. బయటికి చూస్తూ, చేత్తో ఒళ్లో తడుముకుని కాయల్ని ఏరుకుంటోంది. కడుపులో కలవరం మొదలై వరం శ్వాసకోశం నొక్కినట్టుగా ఉంది. పేజీ తిప్పేడు. ఛిటుక్. పెదాలు బిగించి పుస్తకాన్ని కళ్లకి దగ్గిరిగా పెట్టుకున్నాడు. ఛిటుక్. రైలు శబ్దం కంటే ఎందుకో వేరుశనగల శబ్దం ఎక్కువగా వినిపించిం దతనికి. మళ్లీ ఛిటుక్. ఒక్కో నరం బిగువుగా లాగి టప్పుమని తెగే శబ్దంలా ఉం దది. ఒళ్లో తచ్చాడే ఆమె చెయ్యి వరం నరాల్ని బిగిస్తోంది. ఛిటుక్.

నల్లటి చలిగాలి లోపలికొచ్చి పడుతోంది. హఠాత్తుగా పేజీ మీది అక్షరాలు చిన్న ముద్దగా తయారయ్యాయి. తదేకంగా చూస్తోన్న అతని కళ్లముందు నల్లటి ముద్ర క్రమంగా సాగి స్త్రీ అయి పేజీ నిండిపోయింది. క్రీనీడ. ఆరోగ్యంగా, నల్లగా సిగముడి. తలమీంచి లంగా దిగుతోంది. నున్నటి భుజాల మధ్య...

సాయంత్రం ఆరు దాటింది. అలిసిపోయాడు వరం. చేత్తో నల్లసంచీ ఊపుకుంటూ ఇంటికి బయలుదేరేడు. ఇంటికెళ్లినా చెయ్యవలసిన పని కొండలా కనిపిస్తోం దతనికి. మలుపు తిరుగుతూండగా ఆనందరావు జ్ఞాపకం వచ్చేడు. నడక వేగం పెంచి తిన్నగా రెండు వీధు లవతలి ఆనందరావు ఇంటికి బయలుదేరేడు. గేటు తెరుచుకుని తలుపు తట్టేడు వరం. తలుపు దగ్గిరిగా వేసుంది. రెండుసార్లు పిలిచినా జవాబు లేదు. తలుపు తోసుకుని ముందు గదిలోకి అడుగుపెట్టేడు వరం.

''ఎవరూ?''

ముందుగది చిన్నది. రెండు వేపులా మరో రెండు గదు లున్నాయి. ముందున్న ఎడంవేపు గదిలోంచి ఆనందం చెల్లెలు నిర్మల అడిగింది.

''ఆనందరావు లేడా?''

''మీరా?... కూచోండి వస్తున్నా.''

కూచోబోతూ గోడవక్క నున్న టేబిలు మీద పేపరు కోసం రెండడుగులు ముందుకేసి వక్క గదివేపు చూశాడు వరం. గదిలోపల ఫాను గాలి తెరని కదిలిస్తోంది. స్తంభించిపోయాడు వరం. అప్పుడే స్నానం చేసి వచ్చి బట్టలు వేసుకుంటోంది నిర్మల. సిగముడి. నున్నటి, నల్లటి ఒళ్లు. రెండు చేతులూ ఎత్తి తలమీంచి లంగా వేసుకుంటోం దామె.

నాలుగురోజుల తరవాత నిర్మల ఇంటిముందు నుంచుని కనిపించింది. నిండుగా బట్టలు వేసుకున్న ఆమెని చూడగానే విచిత్రం అనిపించింది వరానికి.

నల్లటి ఆమె నీడ అతనిలో చేరుకుని క్రమంగా అణురూపంలో ఎక్కడో ఇంకిపోయింది ...... ఛిటుక్. చేతిలో పుస్తకం జారిపోబోయింది. పేజీ తిప్పేడు వరం. క్రీగంట యువకుణ్ని చూశాడు. ఎప్పుడు వెలిగించాడో దరిద్రపు సిగరెట్టు; ఆమె వేపే చూస్తున్నాడు. నోట్లో సిగరెట్ పెట్టుకుంటూ కొంచెం నవ్వి నట్టనిపించింది. ఏ ఊరో? నంచీ లేదు, పెట్టే లేదు. ఊఁ... ఇటువంటి రకాలు అటువంటి రకాలతో ఏ ఊరు వడితే ఆ ఊరు పోతారు. తను చూడ్డం లేదనుకుని రహస్యంగా నవ్వుకుంటున్నారు. కచ్చితంగా వాడు దాంతో పోతాడు. దానికీ పెళ్లి అయినట్టు లేదు. అయినా మాత్రం ఏముంది? పైట గాలి కొదిలేసి ఒక్కత్తే రాత్రి బయలుదేరిందంటే ఆ రకవేఁ. ఛిటుక్. ముప్పాతిక వక్షం కనిపిస్తోంది. ఛిటుక్. ఒళ్లో కదుల్తున్న ఆమె చెయ్యి అతని ఉనికిని ఎప్పుడో ఊడబెరికింది. వళ్లు గిట్టకరిచి లేచాడు. ముక్కు గట్టిగా మూసుకుని బాత్రూం లోకి వెళ్లొచ్చాడు. రైలు టకటక ఊగిపోతూ వేగం తగ్గుతోంది. పెట్టె తలుపులు రెండూ తెరిచే ఉన్నాయి. గుమ్మం దగ్గిర నుంచుని బయటికి చూశాడు వరం. మొహానికి బలంగా గాలి తగిలింది. వరం కంట్లో చిన్న నలక పడింది. తల వెనక్కి తీసుకుని జేబురుమాలుతో కన్ను ఒత్తుకుంటూ వెనక్కి నడిచాడు.

ఆమె సీటు ఖాళీగా ఉంది. కంగారుగా అటూ ఇటూ చూశాడు వరం. యువకుడు యధాస్థానంలోనే ఉన్నాడు. కాస్త కుదుటబడి కూచుంటూ వరం పక్కభాగంలోకి చూశాడు. ఆమె పొడుగు బెంచీ చివర కిటికీ పక్కన కూచుంది. వెనక్కి అనుకుని కూచున్నాడు వరం. అ కారణంగా ఆమె మీద కోపం వచ్చిం దతనికి. ఏదో స్టేషన్లో ఆగి బయలుదేరింది రైలు. పెద్దగా ఆవలించాడు పక్కభాగంలో రైతు. పడుకున్నాడేమో రెండు కాళ్లూ బెంచీ దాటి కనిపిస్తున్నాయి. యువకుడు మళ్లీ సిగరెట్ వెలిగించాడు. క్షయ రోగంతో కొద్ది దినాల్లో చావడం ఖాయం, అనుకున్నాడు వరం. బయట చీకటి తడి కార్బన్ కాయితంలా ఉంది. యువకుడు లేచేడు. నోట్లో సిగరెట్‌తో ఓసారి వళ్లు విరుచుకుని వరాన్ని దాటి వెళ్లి కిటికీ దగ్గిర నుంచున్నాడు. అమ్మవెధవా! వరం గుండె వేగం పుంజుకొంది. వాచీ చూసుకుంటూ యువకుడు యధాలాపంగా ఆమె ఉన్న భాగంలోకి వెళ్లేడు. అంటే తను ఉన్నా లేనట్టే లెక్క. వెనక్కి ఆనుకుని చెవులు రిక్కించి విన్నాడు వరం. నవ్వు వినిపించింది అనుకున్నాడు వరం. మాటలు సరిగా వినిపించడం లేదు. మెల్లిగా యువకుడు కూచున్నవేపు జరిగేడు వరం. మాటలు అస్పష్టంగా వినిపించాయి. వరానికి గొంతు తడారి దాహం అనిపించింది. స్థిరంగా అక్కడ కూచోడం కష్టంగా ఉంది. [''గాడిద కొడుకులు''] త నెక్కడ దిగాలో మర్చిపోయాడు వరం. రైలు గొడవలో వక్కనుంచి ఏవీ వినిపించడం లేదు. [తిరుగుబోతు]. వరానికి కడుపులో కదలిక ఎక్కువైంది. మెల్లిగా లేచి ఆమె ఖాళీ చేసిన కిటికీ పక్కసీట్లో వక్కకి తిరిగి కూచున్నాడు. జాగ్రత్తగా ముందుకి వంగి కాళ్లు ఎదురుగా తిప్పుకున్నాడు. ఏవీ కనిపించడం లేదు. వెనక్కి జరిగి, నుంచుందావని లేవబోయాడు వరం. చెప్పుల కింద ఛటఛట శబ్దం చేస్తూ వేరుశనగ కుప్పలు విరిగేయి. ఒక్క అడుగులో వెళ్లి తన సీట్లో కూచున్నాడు వరం. వాళ్లకి తెలిసిపోయిందా? రైతుకాళ్లు శవం కాళ్లలా నిశ్చలంగా పడి ఉన్నాయి.

అవతలి భాగం నిశ్శబ్దంగా ఉంది. వరానికి ఏం చెయ్యాలో తోచలేదు. అరచేతులు చెమ్మగిల్లాయి. క్షణం సేపు కళ్ళు మూసుకున్నా డతను. నున్నటి నల్ల నీడ. కిటికీ పక్క నుంచి కేబిన్ దాటిపోయింది. చిన్న కుదుపుతో ఆగింది రైలు. వరం వెనక భాగం నుంచి గాజుల శబ్దం వినిపించింది. నవ్వు. యువకుడు వచ్చి ఓసారి వెనక్కి, ఓసారి వరాన్ని చూసి రైలు దిగి వెళ్ళిపోయాడు. వరానికి మనసు కొంచెం తేలికపడింది. ఆమె వచ్చి మళ్ళీ కిటికీ పక్క కూచుంది. జుట్టు చెదిరి నట్టుంది. కాళ్లు రెండూ ఎదుటి సీటు మీద పెట్టి కూచుం దామె. పరీక్షగా చూశా డామెని. గంట. కొట్టేరు, చటుక్కున పక్క భాగంలో నిద్రపోతున్న రైతు లేచి కూచున్నాడు. సంచీతో లేస్తూ ఎవర్నీ ఉద్దేశించకుండా అడిగాడు-

''ఏ ఊరిది !''

''దిగాన్లా'' ఆమె చెప్పింది. సన్నటి గొంతు

[''మీరా కూచోండి'']

''నువ్వేడదాకా?''

''కామెవల్లిలే.''

కామేపల్లి అంటే పిడుగు రాళ్ల దాటిన తరువాత. రైలు కదలబోతూండగా రైతు దిగిపోయాడు. రైలు కదిలింది.

వరం ఆమె వేపు చూశాడు. మొత్తం పెట్టెలో ఆమే, తనూ. ముఖం తుడుచుకున్నాడు వరం. ఆమె కళ్ల కింద కాటుక బుగ్గకి అంటుకుంది. అతని చూపులు పడి కదిలిం దామె. ఆమె వేపే చూస్తున్నాడు వరం. అతని కళ్లు వేడిగా ఉన్నాయి. ఆమె కళ్ళు నవ్వుతున్నాయి. కొంచెం నవ్వుతూ అడిగిం దామె.

''ఏ వూరు బోవాలా?''

రైలు గిర్రున తిరుగుతోంది. గాలి చెవులో దూరి హోరు మంటోంది. వరం నుదుట స్వేదం కమ్మింది. గుటక మింగి, గొంతు పెగుల్చుకుని అన్నాడు వరం.

''కామేపల్లి''

★

